పటాన్‌చెరు : జాతీయ జెండాకు గౌరవవందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

నారాయణఖేడ్‌లోని ఇందిరాచౌక్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి

అందోల్ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

నారాయణఖేడ్ : బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జాతీయజెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఎగిరిన త్రివర్ణ పతాకం

- ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాలు

75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ము వ్వన్నెల జెండా రెపరెపలాడింది. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ వల్లూరి క్రాంతి శుక్రవారం జాతీయ పతా కాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రధాన న్యా యమూర్తి ప్రభాకర్‌రావు, ఎస్పీ చెన్నూరి రూపేశ్‌లతో కలిసి వేడుకలు నిర్వ హించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశభక్తిని చాటుతూ కొందరు జాతీ య జెండా స్టిక్కర్లు వేసుకుని, మరికొందరు జెండాలు చేతబూని ర్యాలీలు చేశారు. ఈ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ చెన్నూరి రూపేశ్, జిల్లా పరిషత్‌లో జడ్పీ సీఈ వో ఎల్ల య్య, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యం జెండాను ఆవిష్కరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అం దిస్తున్న తీరుపై వివిధ శాఖలు ప్రదర్శించిన శక టాలు ఆకట్టుకున్నాయి. హత్నురా మండలం కాసాల పాఠశాలకు చెందిన 80మంది విద్యా ర్థుల విన్యాసాలు అలరించాయి.

ఆకట్టుకున్న శకటాలు..

పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన శకటాలు ప్రేక్షకులు, అధికార యంత్రాంగాన్ని ఆకర్షిం టాయి. ఎన్నికల సంఘం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన శకటం ఆకర్షణ గా నిలిచింది. ఆరు గ్యారెంటీలకు ప్రజాపాలన ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరణ విభాగం

పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేశ్

ఆకట్టుకున్నది. కూలీలకు ఉపాధి, స్త్రీనిధి రుణా లు అందించడం, వ్యక్తిగత రుణాలు వంటి శక టాలు ఆదర్శంగా నిలిచాయి.

వివిధ శాఖల స్టాళ్ల పరిశీలన

పోలీస్ మైదానంలో ఏర్పాటు చేసిన శాఖల వారీ స్టాళ్లను అధికార యంత్రాంగం సందర్శిం చారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆయుధాల విభాగం, షీటీమ్స్, డీపీఆర్‌వో, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డీడీఎస్ చిరుధాన్యాల బాం డాగారం, వైద్యారోగ్యశాఖ, మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ, విద్యాశాఖ, జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభి వృద్ధి సంస్థ, నీటి పారుదల శాఖ, మిషన్ భగీ రథ, పశు సంవర్ధకశాఖ, ఉద్యానవన శాఖ, వ్య వసాయశాఖ, అటవీశాఖ, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు పథకాలను స్టాల్స్‌లో ప్రదర్శించారు.

– న్యూస్‌నెట్‌వర్క్, సంగారెడ్డి, జనవరి 26

సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎస్పీ చెన్నూరి రూపేశ్

అమీన్‌పూర్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండుంగారెడ్డి

భెల్ అంబేద్కర్ స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఈడీ కేబీరాజా

సంగారెడ్డి : జాతీయ జెండాను ఆవిష్కరించిన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి

జహీరాబాద్ : జెండావిష్కరణలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఆర్డీవో వెంకారెడ్డి

మునిపల్లి : బుధేరాలో భారీ జెండాతో విద్యార్థులు

బొల్లారం : మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న కమిషనర్ సంగారెడ్డి

జహీరాబాద్ : 300 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కంది : జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీవో విశ్వప్రసాద్

శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

సెయింట్ పీటర్స్ పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

సంగారెడ్డిలోని పరేడ్‌గ్రౌండ్‌లో విద్యార్థులు నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలు

పరిశ్రమల సహకారంతో మరింత అభివృద్ధి

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

జిన్నారం, జనవరి 26 : పరిశ్రమల సహ కారంతో గ్రామాలను మరింత అభివృద్ధి చేసు కుందామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఖాజీపల్లి గ్రామ పరిధిలోని జీఎంఆర్ కాలనీలో న్యూలాండ్ పరిశ్రమ సహకారంతో రూ.30లక్షలతో నిర్మించే ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు మండల, స్థానిక ప్రజాప్రతినిధులు, పరిశ్రమ ప్రతినిధులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పటాన్‌చెరు ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించిన గూడెం మహిపాల్‌రెడ్డికి ఖాజీపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఘన సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ చిట్ల సత్యనారా యణ, ఎంపీటీ సీ ఆకుల భార్గవ్, న్యూలాండ్ పరిశ్రమ ప్రతినిధులు డీవీ రెడ్డి, రామకృష్ణ, రవి కృష్ణమోహన్, సురేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేశ్, ఉపసర్పంచ్ బాలమణీఆం జనేయు లు, బీఆర్ఎస్ నాయకులు ఆకుల నవీన్‌కుమార్, గద్దె నర్సింహ, సురేశ్, గద్దె గణేశ్, మహేశ్, నరేశ్, వరుణ్ పాల్గొన్నారు.

ఖాజీపల్లి జీఎంఆర్ కాలనీలో ఓహెచ్‌ఆర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

క్రీడల్లో రాణించాలి

న్యాల్‌కల్, జనవరి 26: మండలంలోని హద్నూర్‌లో శుక్రవారం క్రీడాకారులకు కేసీ ఆర్ స్పోర్ట్స్ కిట్లను ప్రజాప్రతినిధులు అంద జేశారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో సర్పంచ్ వీరమణి, బీఆర్ఎస్ మం డల ప్రధానకార్యదర్శి రాజ్‌కుమార్ ఆధ్వ ర్యంలో క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను సద్వినియోగం చేసుకుని క్రీడ ల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ నాయకులు ఆశప్ప, మహేశ్, రాజు, పవన్‌పటేల్ పాల్గొన్నారు.

ఓటరు లిస్టును సరి చేయాలి

కోహీర్, జనవరి 26: ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరి చేయాలని ఆర్ఐ సత్య నారాయణ ఆదేశించారు. శుక్రవారం మండ లంలోని గురుజువాడ, మద్రి గ్రామ పంచా యతీ కార్యాలయాల్లో బీఎల్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన ఓటర్ల పేర్లను తొలిగించాలని సూచించారు. గ్రామా ల్లో స్థానికంగా ఉండే వారి పేర్లను మాత్రమే అర్హులుగా గుర్తించాలన్నారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు.

ఆర్ఆర్‌నగర్ కాలనీ అధ్యక్షుడిగా జగన్నాథ్‌రెడ్డి



ఆర్ఆర్‌నగర్ కాలనీ అధ్యక్షుడు జగన్నాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం,జనవరి 26: ఆర్సీపు రం డివిజన్‌లోని రామచంద్రారెడ్డినగర్ కాల నీ అధ్యక్షుడిగా జగన్నాథ్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ కార్పొరేటర్ పుష్పా నగేశ్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి నేతృత్వం లో కాలనీ సొసైటీ, కాలనీవాసుల అభిప్రా యం మేరకు కాలనీ అధ్యక్షుడిని నియమిం చారు. ప్రస్తుతం కాలనీ అధ్యక్షుడిగా కొనసా గుతున్న చంద్రశేఖర్ గుప్తాను గౌరవధ్యక్షు డిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్య క్షుడు జగన్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభి వృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అధ్యక్షుడిగా ఏకగ్రీవం అవడానికి సహకరిం చిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. పూర్తి బాడీని త్వరలో నియమించి, కాలనీలో ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

రంగోత్సవ్‌లో విద్యార్థులకు బహుమతులు

కోహీర్, జనవరి 26: మండలంలోని ది గ్వాల్ గ్రామంలో కొనసాగుతున్న(న్యాల్‌కల్) రంగోత్సవ్‌లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. నెల రోజుల క్రితం నిర్వహించిన ఆన్‌లైన్ రంగో త్సవ్ పోటీల్లో వారు సత్తా చాటారు. చిత్రకా రుడిగా ఒకరు అవార్డు పొందగా, 12 మం దికి గోల్డ్ మెడల్, 13మంది సిల్వర్ మెడల్ సాధించారని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలాదేవి తెలిపారు. రంగోత్సవ్‌లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం బహు మతులు అందజేసి అభినందించారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

రామచంద్రాపురం, జనవరి 26: భారతీన గర్ డివిజన్ మ్యాక్ సొసైటీ కాలనీలోని సా యిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సంద ర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేసి బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, పుష్పానగేశ్ పాల్గొని బాబాను దర్శించుకున్నారు. అనంతరం భక్తు లకు అన్నదానం చేశారు.

సాయిబాబాను దర్శించుకుంటున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, పుష్పానగేశ్

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నారాయణఖేడ్, జనవరి 26: నారాయణ ఖేడ్ మండలం సత్యగామకు చెందిన సంతో ష్, హన్మంత్‌రావుపేట్‌కు చెందిన చాకలి భూమయ్య ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ ఎమ్మె ల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పరామర్శించారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటా నని భరోసానిచ్చారు. ఆయన వెంట రవీంద ర్‌నాయక్, సర్పంచ్‌లు వెంకటేశం, దత్తు తది తరులు ఉన్నారు.